APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | గురువారం 27 ఆగస్టు 2026 | సంపుటి : 1 | సంచిక : 59 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## ఎన్నికల కోసం...
# పార్టీల వ్యూహాలు

- స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి.
- అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి
- సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది
- గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే.
- మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది
- 2024 ఎన్నికల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన ఆ పార్టీకి స్థానిక ఎన్నికలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశం కావచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి పెట్టాయి. మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లోనూ ఇదే సమన్వయాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే. అయితే నియోజకవర్గాలు, స్థానిక పరిస్థితులు, పార్టీకి ఉన్న బలం, అభ్యర్థుల సామర్థ్యం వంటి అంశాలను పరిశీలించి టీడీపీతో కలిసి నిర్ణయం - మిగతా3లో



## పేద మహిళలకు ఏటా
# రూ. 40 వేలు

- అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ
- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలను 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేశ్

## ఆ శాఖకు నేను
# సంరక్షకుడిని మాత్రమే

- ముంబైలో నారా లోకేశ్
- ముంబైలో ఫార్చ్యూన్ ఇండియా సంస్థ '40 అండర్ 40' అవార్డుల కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన నారా లోకేశ్
- ఆర్పీఎస్జీ గ్రూప్ వైస్ చైర్మన్ శాశ్వత్ గోయెంకా అడిగిన ప్రశ్నలకు లోకేశ్ జవాబులు
- కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారా బ్రహ్మణి

**అమరావతి**

వ్యాపారమైనా, రాజకీయమైనా తాను నిర్వహించే సంస్థలకు, శాఖలకు కేవలం సంరక్షకుడిని (కస్టోడియన్) మాత్రమేనని, తనకు అప్పగించిన బాధ్యతలను మరింత మెరుగైన స్థితికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణలో స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే మూడు సూత్రాలే తమ విజయ రహస్యాలని ఆయన వెల్లడించారు. దేశంలోని యువ వ్యాపారవేత్తలు, - మిగతా3లో




## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!



## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి





## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో
# మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



# రాయలసీమకు జగన్ ఏం చేశారు?

- మంత్రి నిమ్మల సూటి ప్రశ్న
- ఐదేళ్లలో రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదని మంత్రి నిమ్మల విమర్శ
- గొడ్డలి పార్టీ నేతకు ప్రాజెక్టులపై అవగాహన శూన్యమని ఎద్దేవా
- శ్రీశైలం, తుంగభద్ర, గోరుకల్లు మరమ్మతులను జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- సీమకు ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహం జగన్ చేశారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాకే ప్రాజెక్టుల పనులు వేగవంతం అయ్యాయని వెల్లడి

**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు చేసిందేమీ లేని జగన్, ఇప్పుడు నీటిపారుదల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహాన్ని జగన్ రాయలసీమకు చేశారని, ప్రాజెక్టులపై కనీస అవగాహన లేని వ్యక్తి గొడ్డలి పార్టీ నాయకుడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "'రప్ప రప్ప' అంటూ పొట్టేళ్లను నరికినట్లు నరుకుతామని హెచ్చరికలు చేసే జగన్ నోటి నుంచి రాయలసీమ, ఇరిగేషన్ మాటలు రావడం హాస్యాస్పదం. తన ఐదేళ్ల పాలనలో శ్రీశైలం, - మిగతా3లో

## ఇక రాష్ట్రమంతటా
# సంజీవని



- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- జనవరి 1 నుంచి ఏపీలో 'సంజీవని' ప్రాజెక్టు అమలు
- కుప్పం, చిత్తూరులో విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
- ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం
- ప్రజల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత
- కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ 'సంజీవని' ప్రాజెక్టును జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుప్పం, చిత్తూరు నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ ప్రాజెక్టు అద్భుతమైన ఫలితాలు ఇవ్వడంతో, దీనిని రాష్ట్రమంతా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు సీఎంకు - మిగతా3లో



## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ..
# ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు




## రైతు జీవనాధారం కోసమే జలధార.

పెనుగొండ నియోజకవర్గంలో 43 చోట్ల మూడు కోట్లతో పనులు.

చెట్ల మొరం పల్లి వద్ద జరుగుతున్న....జలాధార పనులను పరిశీలించిన మంత్రి సవిత





**గోరంట్ల ఆగస్టు 26 తెలుగు స్వరం** పెనుకొండ నియోజకవర్గంలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు నీటి వనరులను సద్వినియోగం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలాధార కార్యక్రమం పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు.గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీలో జరుగుతున్న జలాధార పనులను బుధవారం మంత్రి సవిత పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జలాధార పనులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని, పెనుకొండ నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో 43 పనులు చేపట్టామని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం, చెరువులు, నీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు, ప్రజలకు ప్రయోజనం కల్పించడమే జలాధార కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జలాధార పనుల వల్ల భూగర్భ జలమట్టాలు పెరిగి సాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవిత సూచించారు. జలాధార పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ గాజుల వేణుగోపాల్, డీలర్ చంద్రశేఖర్, కమ్మల వాండ్లపల్లి ప్రభాకర, పసుపులేటి శ్రీనివాసులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమపై సవాలకు....

# ప్లేస్ మీరే డిసైడ్ చేయండి..!!

గోరంట్ల ఆగస్టు 26 తెలుగు స్వరం

'మా నాయకుడు రప్పా రప్పా అని నరకమని చెప్పలేదు... కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదు... మాకు సభ్యత, సంస్కారం నేర్పారు...ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు... మీకు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రండి... పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా... గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా... కల్యాణదుర్గమైనా... ధర్మవర మైనా... పులివెందులైనా... ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేయండి...అంతేగాని నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదు... మేం పక్కా మాస్... మా నోళ్లకు - మిగతా3లో



## పల్లె పుట్టాక ఫస్ట్ టైం ....

# అడవి పల్లెకు అద్భుత రోడ్డు..!!

- వైసీపీ నాయకులకు మంత్రి సవిత స్ట్రాంగ్ వార్నింగ్.
- 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా.
- ఒక్క రోడ్డయినా వేశారా....అభివృద్ధిపైన చర్చకు రెడీ.
- ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేసుకోండి.
- ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు.
- నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు.
- ఏటా డీఎస్సీలు నిర్వహించబోతున్నాం.
- పుట్టింది పెనుకొండలో ... పెరిగింది అక్కడే... పోయేది అక్కడే..
- నేనేంటో పెనుకొండ వాసులకు తెలుసు.
- ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటున్నాను : మంత్రి సవిత.
- గోరంట్ల మండలంలో రూ.2.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.







గోరంట్ల ఆగస్టు 26 తెలుగు స్వరం

'మా నాయకుడు రప్పా రప్పా అని నరకమని చెప్ప లేదు... కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదు... మాకు సభ్యత, సంస్కారం నేర్పారు...ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు... మీకు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రండి... పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా... గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా...ల్యాణదుర్గమైనా... ధర్మవరమైనా... పులివెందులైనా... ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేయండి...అంతేగాని నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదు... మేం పక్కా మాస్... మా నోళ్లకు కంట్రోల్ ఉండదు... ఖబడ్దార్' 'నేను లోకల్... పుట్టింది ఇక్కడే ... పెరిగింది ఇక్కడే... పోయేది ఇక్కడే... నేనేంటో పెనుకొండ వాసులందరికీ తెలుసు... శత్రువు ఇంటికి వచ్చినా కాఫీ ఇచ్చి గౌరవమిస్తా... సొంత కార్యకర్తలపై, బంధువులపై తప్పుడు కేసులు పెట్టే నైజం నాది కాదు...' '5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా రాష్ట్రంలో ఎక్కడైనా రోడ్డు వేశారా... - మిగతా3లో





# పరమశివుని... ప్రాణ ప్రతిష్టలో పల్లె ప్రజలు









.....అంగరంగ వైభోవంగా శ్రీ పరమ శివుని విగ్రహా ప్రతిష్టాపన.

....పెద్ద ఎత్తున తరిలి వచ్చిన గ్రామస్థులు, బక్తాదులు.

....ప్రత్యేక పూజలు, హోమాలు, శివుని విగ్రహానికి కాశీ గంగా జలాల అభిషేకాలు.

**రొద్దం :** మండలం లోని శేషాపురం గ్రామములో శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్య సమేత శ్రీ పరమ శివుని విగ్రహా ప్రతిష్టాపన మహోచ్చవము బుధవారం అంగరంగ వైభోవంగా జరిగింది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమం రెండు రోజుల నుండి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. స్వామీ వార్ల విగ్రహా ప్రతిష్టాపన, గోపూజ, కళాశారాధన, బలిహరణము, కూష్మాండచెదనము, కుంబాబీ షేకము, స్వామీ వార్లకు అభిషేకం, అలంకరణ, ఆస్థావధాన సేవ అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాధాలు అందజేశారు. ఈ సందర్భంగా సోముశేఖర్ రెడ్డి, అరుణ్ రెడ్డి మాట్లాడుతూ కాశీ నుండి గంగాజలాలు తీసుకొచ్చాము అని ఆ గంగాజలల తోనే కలిశాలు తయారు చేసి పూజలు అనంతరము పంచముఖ ఆంజనేయ స్వామికి మరియు, శివునికి ప్రధక్షణాలు చేసి శివునికి అభిషేకము చేసాము అని తెలిపారు. స్వామీ దర్శనానికి బక్తాదులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరిలి రావడముతో అక్కడ భక్తధులతో క్రిక్కిరిసి పోయింది. ఇంకో విశేషం ఒకే చోట శ్రీ ఆదినారాయణ స్వామీ దేవాలయము, పంచముఖ ఆంజనేయ స్వామీ దేవాలయము, శివాలయము ఉండడము అలాగే అక్కడ ఒక చల్లని వాతావరణము ఉండడము అందరిని ఆకట్టుకున్నది. మూడు దేవస్థానం లు పూజలు జరగడము ఇలా ప్రతి ఒక్కరికి మయమరిపించింది. చూడడానికి ఎంతో అందమైన వాతావరణము తో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో బక్తాదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పల్లె పుట్టాక ఫస్ట్ టైం .... అడవి పల్లె కు అద్భుత రోడ్డు..!!

-మొదటిపేజీ తరువాయి

జల్ జీవన్, జలధార అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారా..? చివరికి పులివెందులకు సాగునీరు ఇచ్చింది చంద్రబాబే... త్వరలో తాగునీరు కూడా ఇవ్వబోతున్నదీ చంద్రబాబే .అంటూ వైసీపీ నాయకులపై మంత్రి సవిత తీవ్రంగా విరుచుపడ్డారు. తనను గెలిపించిన పెనుకొండ నియోజక వర్గ వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినతరవాతే గ్రామాల్లో అడుగుపెడుతున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రాస్ కూటమి ప్రభుత్వమని స్పష్టంచేశారు. అక్టోబర్ నుంచి నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ల స్థలాలు కూడా అందజేయబోతున్నామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి, గొడ్డలి పార్టీకి గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల మేర రూ. 2.50 కోట్ల చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, గత ఎన్నికల్లో గోరంట్ల మండల వాసులు తనను అఖండ మెజార్టీ ఇచ్చారన్నారు. గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని ఆనాడే చెప్పానని, ఇపుడు మాట నిలబెట్టుకున్నానని అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల్లోనూ రహదారులు, సీసీ డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇళ్ల స్థలాలు కూడా కేటాయించనున్నామని మంత్రి సవిత తెలిపారు.



**ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోతా..**

'నాది పెనుకొండే... ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోయేది... నా గురించి పెనుకొండ నియోజక వర్గ వాసులందరికీ తెలుసు. నా ఇంటికొస్తే శత్రువుకైనా కాఫీ సాగునంపుతా... ఇదీ నా నైజం... నా కార్యకర్తలపై, బంధువులపై తప్పుడు కేసులు పెట్టడం నాకు చేతకాదు' అని మంత్రి సవిత అన్నారు. తమ నాయకుడు రప్పా రప్పా నరకమని, కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదని న్నారు. తమకు సభ్యత, సంస్కారం నేర్పారని, వైసీపీ నాయకులకు దమ్ముంటే అభివృద్ధిపైనా చర్చకు రావాలని, పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా, కల్యాణదుర్గమైనా, ధర్మవరమైనా, పులివెందులైనా, ఎక్కడైనా ప్లేస్, టైమ్ వారే డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదని, తాము పక్కా మాస్ అని, తమ నోళ్లకు కంట్రోల్ కూడా ఉండదు అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరించారు.

**ఏటా డీఎస్సీలు నిర్వహిస్తాం**

అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక్క రోడ్డూ కూడా నిర్మించలేదని మంత్రి సవిత మండిపడ్డారు. జలజీవన్ మిషన్ నిధులు కూడా వినియోగించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఒక డీఎస్సీని కూడా జగన్ నిర్వహించలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. ఆ డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జగన్ కడుపు మంట తీర్చుకుంటున్నారన్నారు. ఇకపై ఏటా డీఎస్సీలు నిర్వహించి, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్లు కూడా జారీ చేసి ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడతామని తెలిపారు. 2014-19లో పులివెందులకు సాగునీరు ఇచ్చిన సీఎం చంద్రబాబుదేనన్నారు. ఇపుడు పులివెందులకు తాడునీరు కూడా అందించబోతున్న ఘనత కూడా ఆయనేదనని మంత్రి సవిత తెలిపారు.

**'స్థానికం'లో కూటమికే పట్టంకట్టండి...**

గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండళ్లలోనే చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. గోరంట్ల మండలానికి సంబంధించి పలు ఎన్నికల హామీలు నెరవేర్చామని, మిగిలిన హామీలను స్థానిక ఎన్నికలు ముగియగానే చేపడతామని మాటిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్ కూటమి అయితే, విధ్వంసానికి మారు పేరు వైసీపీ అని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని గోరంట్ల మండల వాసులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్థానిక నేతలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణ, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, రంగప్ప,కమ్మలవాండ్ల పల్లి నాగేంద్ర, పసుపులేటి శ్రీనివాసులు, గాజుల వేణుగోపాల్, డీలర్ చంద్రశేఖర్, ప్రభాకర్, రోహిత్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, మందలపల్లి గంగాధర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగే నాయక్,అజంతుల్లా, గిరిధర్ గౌడ్, రుషభ దేవుడు, జయరాం, చుండూరు నరేంద్ర రాయల్, కమ్మవారిపల్లి వెంకటేష్, గంగంపల్లి రుద్ర ప్రకాష్, పసుపులేటి శ్రీనివాసులు, రెడ్డి చెరువు కట్ట కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మీపతి, కురుబ మహేంద్ర, సుభహాన్, నబి రసూల్, వాటర్ ప్లాంట్ కలీం, జనసేన వెంకటేష్, స్థానిక నేతలు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రాఘవ, రామకృష్ణ, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు పై ఇక.... రై రై ప్రయాణం..!!

**.....గోరంట్ల--హిందూపురం జాతీయ రహదారి పనులను వేగవంతం చేసిన మంత్రి సవిత**

**.....పూర్తయిన రహదారి పనులను ప్రారంభించిన మంత్రి సవిత.**

**.... బైపాస్ ఏర్పాటుతో రవాణా వేగవంతం... గోరంట ప్రజల భద్రత పటిష్టం.**







**గోరంట ం.** గోరంట్ల మండలం నుంచి హిందూపురం వరకు సుమారు 30 కిలోమీటర్ల మేర రూ.500 కోట్ల వ్యయంతో చేపడుతున్న జాతీయ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోకి భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న విషయాన్ని స్థానికులు మంత్రి సవిత దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి సవిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో పూర్తయిన రహదారి పనులను మంత్రి సవిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. జాతీయ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే గోరంట్ల, హిందూపురం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చని పంట పై పగ... నేల కూలిన వక్క.

**....పంటకు వచ్చిన....వక్క చెట్లను నరికివేసిన దుండగులు.**






**పావగడ** తాలూకాలోని వై.ఎన్. హోసకోటె గ్రామానికి చెందిన రైతు హెచ్.పి. కృష్ణప్పకు చెందిన పొలంలో పంటకు వచ్చిన 63కి పైగా వక్క చెట్లను దుండగులు మంగళవారం రాత్రి నరికివేసిన ఘటన జరిగింది. వై.ఎన్. హోసకోటె హోబళి జోడి అచ్చమ్మనహళ్లి సర్వే నం 8/1 పరిధిలోని మేగళపాళ్య గ్రామం పక్కన ఉన్న ఆంజనేయ దేవాలయం వెనుక ఉన్న తన పొలంలో రైతు కృష్ణప్ప సుమారు రెండున్నర వేల వక్క మొక్కలను నాటారు. వాటిలో 63కి పైగా మొక్కలను గుర్తుతెలియని దుండగులు మచ్చుతో నరికి వేశారు. అంతేకాకుండా నీటి సరఫరా పైప్‌లైన్ మరియు మందు కొట్టే స్ప్రేయర్లను కూడా ధ్వంసం చేశారు. గత వారం నేను బోరుబావి మరమ్మత్తు కోసం మోటారు పైకి తీశాను. అది గమనించిన దుండగులు బోరుబావిలో రాళ్లు వేశారు. ఇదంతా చూస్తుంటే ఉద్దేశపూర్వకంగానే నన్ను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనివల్ల నాకు సుమారు లక్షన్నర రూపాయల నష్టం వాటిల్లింది. మూడేళ్లుగా ఎరువులు వేసి సొంత బిడ్డల్లా పెంచుకున్నాను. నేను ఆర్థికంగా ఎదగకూడదు, అభివృద్ధి చెందకూడదనే దురుద్దేశంతోనే ఈ హీనమైన చర్యకు పాల్పడ్డారు. ఇలాంటి సంఘవిద్రోహ చర్యల వల్ల మాలాంటి చిన్న రైతులు బతకడం కష్టం. రాత్రిపూట ఒంటరిగా తిరిగే నా ప్రాణానికే ప్రమాదం తలపెట్టవచ్చు" అని రైతు కృష్ణప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సూక్ష్మంగా విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతు వై.ఎన్. హోసకోటె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఏపీఎస్ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఏకగ్రీవ ఎంపిక







**కదిరి,** ఏపీఎస్ఆర్టీసీ కదిరి డిపో బిసి ఉద్యోగుల సంఘం ఎంపిక బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. కదిరి ఏపీ ఎన్జీవో సమావేశ భవనం నందు కమిటీ ఎంపికను కదిరి బీసీ ఉద్యోగులు నిర్వహించారు. కదిరి డిపో బీసీ ఉద్యోగుల కమిటీ అధ్యక్షులుగా పి శంకరప్ప ( కండక్టర్) కార్యదర్శిగా పి సురేందర్ ( కండక్టర్) కోశాధికారిగా కే హరికుమార్ ( కండక్టర్) వర్కింగ్ ప్రెసిడెంట్ గా డిఎల్ నారాయణ (డ్రైవర్) ముఖ్య సలహాదారులుగా జి రామకృష్ణ (కండక్టర్ ) ఎస్ వెంకటప్ప( ఎం సి ) ప్రచార కార్యదర్శిగా అనిల్ సింహ ( డ్రైవర్) ఉపాధ్యక్షులుగా కె జయశ్రీ ( కండక్టర్), ఈ పురుషోత్తం ( అసిస్టెంట్ మెకానిక్) డివి రమణ ( డ్రైవర్), ఎస్వి రత్నం ( కండక్టర్), సంయుక్త కార్య దర్సులుగా ఎస్ కన్యాకుమారి (కండక్టర్), సి రహమతుల్లా ( డ్రైవర్), మల్లికార్జున (మెకానిక్), సుహానా బేగం ( కండక్టర్), డీజే మోహన్ ( డ్రైవర్), సహాయ కార్యదర్శిగా టి రాజ్ కుమార్ (కండక్టర్ ), పి శివయ్య (కండక్టర్), రామ్మోహన్ (మెకానిక్), ఏఎస్ వాసులు ( డ్రైవర్), ఏఎన్ అహ్మద్( డ్రైవర్ ), కార్యనిర్వాహక కార్యదర్శులు : ఈఎన్ఎస్ రావు (డ్రైవర్ ), జి సురేష్ (కండక్టర్ ), జి రమాదేవి (కండక్టర్ ), బి లక్ష్మీ దేవమ్మ ( కండక్టర్), జీవి రమణ( డ్రైవర్ ) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిక సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారుడు జి రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు జీవి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు, టి ఎన్ యు ఎస్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాయుడు,బహుజన పార్టీ అధ్యక్షులు హంపాపతి గోవిందు, ఉద్యోగుల సంఘం నాయకులు కే కృష్ణయ్య, తనకల్లు శంకర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. బీసీ ఉద్యోగుల ఐక్యత ఎంతో అవసరమన్నారు. సమావేశానికి కదిరి డిపో బీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## అర్హులైన ఓటరు పేరు జాబితాలో ఉండాలి :

**..... ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ.**



**సోమందేపల్లి ఆగష్టు 26**

**తెలుగు స్వరం** అర్హులైన ప్రతి ఓటరూ పేరు జాబితాలో ఉండాలని ఎంపీడీఓ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పందిపర్తి గ్రామంలోని 136 వ బూత్ లో ఓటరు వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఓటర్ వెరిఫికేషన్ చేపడుతున్నామని ఆమె అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూస్తామని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకొని మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భానుమూర్తి, మూర్తి, బీ ఎల్ ఏ శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక సమస్యతో ఆగిన ఆర్టీసీ బస్సు.




**సోమందేపల్లి ఆగష్టు 26, తెలుగు స్వరం** మండల కేంద్రంలోని కొత్తపల్లి క్రాస్ వద్ద హిందూపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. కొత్తచెరువు నుండి హిందూపురం కు వెళ్లే పల్లె వెలుగు బస్సు క్లచ్ వైర్ కట్ కావడంతో బస్సు నిలిచిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కండిషన్ లో ఉన్న ఆర్టీసీ బస్సులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్డు మధ్యలో నిలిచిపోవడంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

## శ్రీవారి భక్తులకు అన్నదానం



**పులివెందుల** : కడప నగర పరిధిలోని దేవుని కడపలో బుధవారం శ్రీవారి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవుని కడపలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహా కుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని కడప జిల్లా ఏపీ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ ఆమోదంతో ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు మూడు రోజులపాటు స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, కడప జిల్లా సెక్రటరీ పి. నిత్యపూజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య, కడప జిల్లా జాయింట్ సెక్రటరీలు పద్మనాభయ్య, రాజశేఖర్, ప్రొద్దుటూరు తాలూకా యూనిట్ కోశాధికారి సదాశివయ్య, రాయచోటి గృహ నిర్మాణ సంఘం ప్రెసిడెంట్ జయచంద్ర, పులివెందుల ఉద్యోగులు నరేష్, గంగ శేఖర్లతో పాటు జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి విగ్రహ ప్రతిష్ట



**పులివెందుల** ): పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలో బుధవారం సీతారామలక్షణ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. దాతలు ఇటు టీటీడీ నిధులు మొత్తం రూ. 20 లక్షల వ్యయంతో ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఆవదానం సుబ్రమణ్యం శర్మ అదుర్యంలో మహా పూర్ణా హుతి అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తొండూరు మండల వైసీపీ కన్వీనర్ వైయస్ మధు, వైసీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గోటూరు చిన్నప్ప, సింహాద్రిపురం మాజీ మార్కెట్ చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచి లక్ష్మి పద్మజ, మాజీ ఎంపీటీసీ ముల్లా జాఫర్ తదితరులు పాల్గొన్నారు

## ఐ.ఎన్.టి.యు.సి స్టేట్ సెక్రటరీలుగా ఈ.ప్రసాద్ రెడ్డి,ఎస్.దాదాపీర్ లు నియామకం

**ధర్మవరం ౦** :ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



ఐ.ఎన్.టి.యు.సి స్టేట్ సెక్రటరీలుగా ఈ.ప్రసాద్ రెడ్డి, ఎస్.దాదాపీర్ లకు నియామక పత్రాలను అందజేశారు. అనంతపురం జిల్లా నుండి ఈ.ప్రసాద్ రెడ్డి ని, శ్రీ సత్యసాయి జిల్లా నుండి ధర్మవరం కు చెందిన ఎస్.దాదా పీర్లను నియమించడం జరిగింది. తదుపరి వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఐ.ఎన్.టి.యు.సి స్టేట్ సెక్రటరీలుగా నియమించినందుకు ఏ.ఐ.సీ.సీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, జననాయకుడు రాహుల్ గాంధీ కి,ఏ.పీ పీసీసీ చీఫ్ షర్మిలరెడ్డి కి, ఐ.ఎన్.టి.యు.సి స్టేట్ ప్రెసిడెంట్ పూల చంద్రశేఖర్ కి, కనుముక్కల సానే ఉమాకి,పీ.సీ.సీ ఉపాధ్యక్షులు శ్రీ కోట సత్యమయ్య కు ధన్యవాదాలు తెలిపారు.మా పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన భాద్యతలను సక్రమంగా నిర్వర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఐ.ఎన్.టి.యు.సి బలోపేతనికి కష్టపడిపని చేస్తామని తెలియచేసారు.

## మోటారు బైకులు, గుడి దొంగతనాల కేసులో దొంగలు అరెస్ట్

**పులివెందుల** పులివెందుల ప్రాంతంలో వివిధ దొంగతనాలకు సంబంధించి ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీరామ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ గతంలో మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో



మూడు బైకులు, జయమ్మ కాంప్లెక్స్ వద్ద నాలుగు బైకులు చోరీకి గురయ్యాయి అన్నారు. అలాగే నామాల గుండు సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయంలో సుమారు 250 కిలోల ఇనుప చూవలను ఇద్దరు దొంగలు తస్కరించారన్నారు. వీటిలో బైకుల విలువ రూ. 7.08 లక్షలు ఉంటుందన్నారు. అలాగే ఇనుప చువ్వలకు సంబంధించి సుమారు రూ. 8.08 లక్షలు ఉంటుందన్నారు. బైకు దొంగతనాల కేసులో కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన భూపతి, ఇన చవ్వల అపహరణ కేసులో మధు కృష్ణ, వెంకట శివలను అరెస్ట్ చేశామన్నారు. భూపతి నుంచి ఏడు బైకులు, మధు కృష్ణ వెంకటశివల నుంచి లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకుని వారి అరెస్టు చేశామన్నారు. ఎస్పీ సచికేతన్, డీఎస్పీ మురళి నాయక్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ పూర్తి చేశామన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, తిమోతిలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీతో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నే అవకాశం లభించడం గర్వకారణం

-ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్



**వేంపల్లె, :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో నిర్వహించనున్న ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్లో ట్రిపుల్ ఐటీకి చెందిన క్రీడా విద్యార్థులకు పాల్గొనే అవకాశం లభించడం ఆర్జీయూకేటీ సంస్థకు, ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి, విద్యార్థులకు గర్వకారణమని ట్రిపుల్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయప్రకాష్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొనే క్రీడా విద్యార్థులతో బుధవారం ట్రిపుల్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయప్రకాష్ సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే కార్యక్రమం ప్రాధాన్యతను వివరించడంతో పాటు, క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసంతో కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రముఖ హాకీ క్రీడాకారుడు, భారత జాతీయ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా సుమారు 1,600 ప్రాంతాల నుంచి పాల్గొన్నే 8 లక్షలకు పైగా యువతను ఉద్దేశించి వర్చువల్గా ప్రసంగించనున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువ క్రీడాకారులను ఒకే జాతీయ వేదికపైకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఆర్జీయూకేటీకి చెందిన ఇడుపులపాయ (ఆర్కే వ్యాలీ) ట్రిపుల్ఐటీ నుంచి క్రీడా విద్యార్థులకు అవకాశం రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ప్రధానమంత్రితో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్ని క్రీడల పట్ల తమ అనుభవాలను, ఆసక్తిని, భవిష్యత్ లక్ష్యాలను జాతీయ స్థాయిలో ప్రతిబింబించే అవకాశం పొందనున్నారని చెప్పారు. ప్రధానమంత్రి స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం విద్యార్థులకు లభించడం వారి ప్రతిభకు గుర్తింపుతో పాటు, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి స్ఫూర్తినిస్తుందని ఆయన తెలిపారు.విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ట్రిపుల్ఐటీ చేస్తున్న కృషికి ఈ ఎంపిక నిదర్శనమని పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. జాతీయ స్థాయి కార్యక్రమంలో తమ విద్యార్థులు పాల్గొనడం సంస్థకు గర్వకారణమని, ఈ అవకాశం ఇతర విద్యార్థుల్లోనూ క్రీడల పట్ల మరింత ఆసక్తి, ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. అనంతరం ఆర్కే వ్యాలీ ట్రిపుల్ఐటీ మై భారత్ అధికారులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా యువతను ఒకే జాతీయ వేదికపైకి అనుసంధానించే ఈ కార్యక్రమం యువ క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని సందేశం ద్వారా యువత క్రీడలను కెరీర్గా ఎంచుకోవడంతో పాటు దేశ క్రీడా రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సంస్థ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ డి. కోనప్ప, శారీరక విద్యా విభాగం అధిపతి రమణారెడ్డి, క్యాంపస్ నిర్వహణ అధికారి ఓబయ్య పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వీధిలైట్లు వెలిగేలా చర్యలు.

23వ వార్డు ఇన్చార్జి అద్రస్ మహేష్.

వార్డు ప్రజలు పరిటాల శ్రీరామ్కు కృతజ్ఞతలు.



**ధర్మవరం ఆగస్టు 26 సీమ వార్త:** ధర్మవరం పట్టణంలోని 23వ వార్డులో వీధిలైట్లు వెలగక రాత్రివేళల యందు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో సమస్య పరిష్కారమైందని వార్డు ప్రజలు సంతోషం వెలబుచ్చారు. వార్డు ప్రజల సమస్యపై స్పందించిన శ్రీరామ్ వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వీధిలైట్లు ఏర్పాటు చేసి వెలిగేలా చర్యలు చేపట్టించారు.వీధిలైట్లు లేక రాత్రివేళల్లో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపిన పరిటాల శ్రీరామ్కు, వార్డు ఇన్చార్జ్ అద్ర మహేష్కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై వార్డు ఇన్చార్జ్ అద్ర మహేష్ విశేష కృషి చేస్తున్నారని వార్డు ప్రజలు తెలియజేశారు .

## చిలకం మధుసూదన్ రెడ్డి నూతన గృహ ప్రవేశం.





**ధర్మవరం ;** ధర్మవరం పట్టణంలోని నూతన గృహ ప్రవేశం లో గిర్రాజు కాలనీ నందు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న భవనంలో గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమం కుటుంబ సమేతంగా బంధుమిత్రుల సమక్షంలో ఈ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం వేదం పండితుల ఆధ్వర్యంలో శ్రీ నరసింహ స్వామి, ధన్వంతరి, సుదర్శన,, మహాలక్ష్మి, దుర్గా హోమం విశేష హోమాలను భక్తిశ్రద్ధలతో చిలకం మధుసూదన్ రెడ్డి దంపతులు నిర్వహించారు. బంధుమిత్రులు అతిధులు జనసేన పార్టీ కార్యకర్తల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ గృహప్రవేశ కార్యక్రమమునకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చిలకం మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు నాణ్యతతో కూడిన విద్యను అభ్యసించాలి



**మడకశిర** విద్యార్థులు పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యను అభ్యసించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప తెలిపారు. బుధవారం మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో మాజీ సర్పంచ్ మడకశిర మండలం క్లస్టర్ కో కన్వీనర్.గుండుమల చంద్రప్ప హాజరయ్యారు. మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ మడకశిర మండలం క్లస్టర్ కో కన్వీనర్.గుండుమల చంద్రప , మడకశిర మండలం కన్వీనర్. నాగరాజు , గోవింద్రపురం గోపి , గుండుమల మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల అధ్యక్షులు,హనుమంత రాయుడు,, మాజీ ఎంపీటీసీ దొరస్వామి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని, యువతే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం అతిథులను ఘనంగా సత్కరించగా, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జరినామాలు తప్పవు.

వన్ టౌన్ సిఐ రెడ్డప్ప, టూ టౌన్ సి ఐ జయ నాయక్.



**ధర్మవరం ;** ధర్మవరం పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్ పరిధిలో ద్విచక్ర వాహనాలు గాని, ఫోర్ వీలర్స్ లో డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం తాగి నడిపితే పదివేల వరకు భారీ జరిమానా విధించబడునని వన్టౌన్ సీఐ రెడ్డప్ప, టూ టౌన్ సీఐ జయ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనము నడిపితే ప్రమాదాలు అధికంగా జరుగుతాయని, ఒక్కొక్కసారి డ్రైవర్తోపాటు ప్రయాణికులు మృతి చెందే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా వాహనదారులు ఎవరైనా మృతిచెందితే వారి కుటుంబం వీధిపాలవుతుందని, వారి పిల్లలు అనాధ కుటుంబం అవుతుందని తెలిపారు. అందుకే కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని చట్టపరంగా, క్రమశిక్షణతో జీవించాలని తెలిపారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మధ్యము, పేకాట, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా మైనర్ బాల బాలికలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, వారికి ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలియకపోవడంతో చాలాచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఇప్పటికే తల్లిదండ్రులకు వాహనాల పట్ల, వినియోగం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన సదస్సులను కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా వాహనదారులు పోలీసులు తనిఖీ చేసే సమయంలో వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులు తప్పనిసరిగా చూపించాలని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగవు అని వారు స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కల్పించుకుని పోలీస్ శాఖ వారికి సహకరించాల్సిందిగా తెలియజేస్తున్నామని తెలిపారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881